**CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY**

**(Accredited by NBA, NAAC with 'A' Grade)**

*(Approved by AICTE, Affiliated To Acharya Nagarjuna University)*

Chalapathi Nagar, LAM, Guntur-522034

**Event:** A Six Day Workshop on "Cloud Computing with AMAZON ALEXA"

**Dates: 29/07/2019 & 03/08/2019**

**Time: 8:30 TO** 3:30 P.M

**Organized by:** CSE Department, in Association with APSSDC & CSI, CIET.








PAPER CLIPS

ఈనాడు
epaper.eenadu.net

# క్లౌడ్ సాయంతో డేటా భద్రత సులభం



క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు

**లాం,(తాడికొండ),న్యూస్‌టుడే:** నేటి సమాజంలో సర్వర్ సాయంతో డేటాను భద్రపర్చుకోవటం చాలా కష్టమని, క్లౌడ్ కంప్యూటింగ్‌తో సులభంగా ఉంచుకోవచ్చునని ఏపీఎస్ఎస్ డీసీ అసోసియేట్ క్లౌడ్ ఇంజినీరు డి.అనూష తెలిపారు. లాం చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ విత్ అమెజాన్ అలెక్సా అంశంపై గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సు శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల ఉన్నతికి కార్యశాలలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కళాశాల సీఈవో డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఐదు రోజుల శిక్షణలో అనేక అంశాలను నేర్చుకున్నారని తెలిపారు. సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ కె.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు క్లౌడ్ కంప్యూటింగ్ ముఖ్యమని, ఇప్పటికే అనేక కంపెనీలు శిక్షణ ఇస్తున్నాయని తెలిపారు. రానున్న కాలంలో ప్రముఖ కంపెనీలకు అత్యంత కీలకమని అన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

Date : 03/08/2019 EditionName : ANDHRA PRADESH( GUNTUR CITY, THADIKONDA ) PageNo : Page 01

# క్లౌడ్ సర్వర్‌తో సమాచారం భద్రం

**● డాక్టర్ రవీంద్రబాబు ● చలపతి ఇంజనీరింగ్‌లో ముగిసిన శిక్షణ శిబిరం**



వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

లాం (తాడికొండ), ఆగస్టు 2: క్లౌడ్ సర్వర్ ఉపయోగించి సమాచారాన్ని భద్రపరుచుకోవచ్చని లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాల సీఈవో డాక్టర్ బి.రవీంద్రబాబు అన్నారు. లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఏపీఎస్ఎస్‌డీసీ, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్‌సీ) సంయుక్తంగా ఐదు రోజుల పాటు క్లౌడ్ కంప్యూటింగ్ విత్ అమెజాన్ అలెక్సా వెబ్ సర్వీసెస్ అనే అంశంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడారు. ప్రస్తుత ప్రపంచంలో సర్వర్‌ని ఏర్పాటు చేసుకొని డేటాను భద్రపరచడం చాలా కష్టమని అన్నారు. వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా ఇప్పటికే తమ డేటాను క్లౌడ్ సర్వర్ ద్వారా భద్రపరుచుకొని వినియోగిస్తున్నాయని తెలిపారు. దీనిని నేర్చుకోవటం ద్వారా విద్యార్థులు ఇండస్ట్రీ రెడీగా తయారయ్యారని అన్నారు.

శిక్షణ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ జాయింట్ అసోసియేట్ క్లౌడ్ ఇంజనీర్స్ డి.హనుషారాణి, బి.సుమన విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను ప్రయోగాత్మకంగా వివరించారు. విద్యార్థులచే ప్రయోగాలు కూడా చేయించారు. ఇందులో బాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్, వీపీసీ, ఈసీటు, ఆర్‌డీఎస్ ఎస్‌త్రీ, లామ్‌డ్బా, పైథాన్, పుట్టీ, వీఎన్.ఎస్.సీ.పీ సాఫ్ట్‌వేర్‌ల గురించి వివరించారు. సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్, ప్లాట్‌ఫాం యాజ్ ఏ సర్వీస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యాజ్ ఏ సర్వీస్‌ల గురించి వివరించారు. శిక్షణ శిబిరంలో నైపుణ్యంతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.కిరణ్‌కుమార్, విద్యార్థులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 03 August 2019
https://epaper.andhrajyothy.com/c/42086150